క్లుప్తంగా

నాణ్యమైన విద్య అందించాలి డీపీఓ భాస్కర్ రెడ్డి



దాచేపల్లి : విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని డీపీఓ ఎంవీ. భాస్కర్‌రెడ్డి అన్నారు. నారాయణపురంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, కేసానుపల్లిలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి ఉపాధ్యాయులు బోధిస్తున్న విద్యా విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యా కానుక కిట్లపై ఆరా తీశారు. అనంతరం జగనన్న గోరుముద్ద ద్వారా తయారు చేసిన ఆహార పదార్థాలను ఆయన పరిశీలన చేశారు. విద్యార్థులు ఆహ్లాదకర వాతావరణంలో చదువుకునేలా ప్రభుత్వం పాఠశాలలను అందంగా తీర్చిదిద్దిందని, విద్యార్థులకు క్రమశిక్షణ, విలువలతో కూడిన విద్యను అందించాలని పీడీఓ భాస్కర్ రెడ్డి చెప్పారు. డీపీఓ వెంట ఎంపీడీఓ శోభారాణి, ఎంఈఓ పినకపాని తదితరులున్నారు.

పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక



పిడుగురాళ్ల: పట్టణంలోని రెండు ప్రాంతాల వాసులు 90 కుటుంబాల వారు టీడీపీకి చెందిన వారు వైఎస్సార్ సీపీలో మంగళవారం ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో చేరారు. పట్టణంలోని శ్రీనివాస కాలనీకి చెందిన చరణ్, దుర్గా ప్రసాద్‌ల ఆధ్వర్యంలో 50 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. అలాగే పట్టణంలోని మిలటరీ కాలనీకి చెందిన మందా సాగర్, 40 కుటుంబాల వారు టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలో చేరారు. వీరంతా గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన నవరత్నాల పథకాలతోపాటు అభివృద్ధిని చూసి వైఎస్సార్ సీపీలో చేరుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో విజయ్, కరిముల్లా, మీసాల శ్రీను, మీసాల నాగేశ్వరావు, రాంబాబు, మేకల మహేష్, మరియబాబు, అశోక్, గోవింద్, అంజి, సంధ్యపోగు రాజేష్, కొండెపోగు ప్రభుదాసు, మందా హనుమంత్, ఎం.వలియం, పసుపులేటి విజయ్‌కుమార్, కేతుపల్లి సునిల్, సిద్దల బాజ్జీతోపాటు తదితరులు ఉన్నారు.

పవన్ వ్యాఖ్యలపై భగ్గుమన్న వలంటీర్లు

- ప్రజా సేవ చేసే వలంటీర్లపై అసత్య ప్రచారం
- దాచేపల్లిలో పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మ దగ్ధం



దాచేపల్లిలో మానవహారంగా వలంటీర్లు

దాచేపల్లి : పవన్ కల్యాణ్ వ్యాఖ్యలపై వలంటీర్లు భగ్గుమన్నారు. వలంటీర్లపై పవన్‌కల్యాణ్ చేసిన వ్యాఖ్యాలకు నిరసనగా దాచేపల్లిలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. నారాయణపురం ఆర్‌అండ్‌బీ బంగ్లా సెంటర్ నుంచి వలంటీర్లు భారీ ర్యాలీగా బయలు దేరారు. స్థానిక కారంపూడి రోడ్డు సెంటర్‌లో పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను మహిళా వలంటీర్లు చెప్పుతో కొట్టారు. సమాజంలో సేవ చేసే వాలంటీర్లపై అసత్య ప్రచారాలు చేసిన పవన్ కల్యాణ్ క్షమాపణలు చెప్పాలని, పవన్ కల్యాణ్‌ను తక్షణమే అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ర్యాలీగా పోలీస్‌స్టేషన్‌కు వెళ్లిన వలంటీర్లు పవన్ కల్యాణ్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వలంటీర్లు మాట్లాడుతూ... ప్రభుత్వం..ప్రజలకు మధ్య వారధిగా పనిచేసే వలంటీర్ వ్యవస్థను కించపరిచేలా పవన్ కల్యాణ్ మాట్లాడడం మంచి పద్ధతికాదని, మహిళా వలంటీర్లను అవమానించేలా మాట్లాడి మనోభావాలు దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వలంటీర్లతో పాటుగా నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య, వైస్ ఎంపీపీ కందుల జాను, పార్టీ మండల కన్వీనర్ కోట కృష్ణ, మాజీ కన్వీనర్ షేక్ జాకీర్‌హుస్సేన్, మహిళ విభాగం నేత వంగా పద్మావతి, కౌన్సిలర్లు చాట్ల క్రాంతికుమార్, నాగుబండి గురువులు, యార్డు డైరెక్టర్లు బుగ్గల జానీ, యర్రంశెట్టి సైదారావు, నాయకులు నెల్లూరి కోటేశ్వరరావు, కొలా జంపాలరెడ్డి, ఉల్లేరు హనుమంతరావు, నాళం శ్రీనివాసరావు, గాదె రామకృష్ణారెడ్డి, కొప్పుల కృష్ణ, అంబటి ఆంజనేయులు, కొర్రపాటి ఏర్రయ్య, బొల్లంపల్లి యరియదాసు, బలుగూరి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



దాచేపల్లిలో పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న వలంటీర్లు



ఒప్పిచర్లలో పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న వలంటీర్లు

కారెంపూడి: జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ వలంటీర్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మండలంలోని ఒప్పిచర్ల గ్రామంలో గ్రామ వలంటీర్లు పవన్ కల్యాణ్ దిష్టిబొమ్మను మంగళవారం సాయంత్రం దహనం చేశారు. గ్రామ రోడ్డు జంక్షన్‌లో దిష్టిబొమ్మను దహనం చేసి దిష్టిబొమ్మను కాళ్లతో తంతూ పవన్ కల్యాణ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఏ ఆధారంతో తమపై ఆరోపణ చేశావని వలంటీర్ వీరేశ్వరరావు ప్రశ్నించారు. అలాగే మహిళా వలంటీర్లు మాట్లాడుతూ ఇంట్లో ఉన్న తమకు వలంటీర్‌గా జగనన్న అవకాశం కల్పించారని నెలకు రూ. 5 వేలు వేతనం ఇస్తూ మేము ప్రజలకు సేవ చేస్తూ గౌరవంగా బతికే అవకాశం కల్పించారని మీరు మాత్రం మమ్ములను హేళనగా మాట్లాడారని ఏ హక్కుతో అలా మాట్లాడారని ప్రశ్నించారు. ఆడ పిల్లలకు సమాన హక్కుల గురించి మాట్లాడే మీరు ఇలా మాట్లాడడం హేళనగా మాట్లాడడం ఏమిటని మీరు మీడియా ముఖంగా వలంటీర్లకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని లేకుంటే ఆందోళన ఉధృతం చేస్తామన్నారు. మాచర్ల నియోజకవర్గంలో నిల్చుని ముందు వార్డు మెంబర్‌గా గెలువు తర్వాత మిగతావన్నీ అంటూ ఎద్దేవా చేశారు. గ్రామ వలంటీర్లతో పాటు ఎంపీటీసీ శ్రీనివాసరావు, పార్టీ నాయకులు కాటా శ్రీను, ఇరెదిండ్ల లాజర్, ఎలీషా, పిన్నెల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వలంటీర్ల అవసరం ప్రజలకు ఉంది...



మేము నిరుపేద కుటుంబానికి చెందినవారం.. గత టీడీపీ ప్రభుత్వంలో మేము ఏది దరఖాస్తు చేసుకున్న ఒక్క పథకం కూడా రాలేదు..వైఎస్సార్ సీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత వలంటీర్ సర్వే చేశాడు. మాకు ఇంటి పట్టా ఇచ్చారు. ఇంటిని మంజూరు చేశారు. నా భర్తకు రైతు భరోసా ద్వారా లబ్ధి చేకురింది. నా చిన్న కుమారుడికి జగనన్న అమ్మ ఒడి ద్వారా లబ్ధి జరిగింది. ఒక్క కుటుంబానికి ఇన్ని మేలులు జరగడం అద్బుతం. మంచి పనులు చేసే విధంగా.. ప్రజలకు సేవ చేసేలా వలంటీర్లను జగనన్న ఏర్పాటు చేశాడు. నిస్వార్థంగా సేవ చేస్తున్న వలంటీర్లను పవన్ కల్యాణ్ అవమానకరంగా మాట్లాడడం దురదృష్టకరం. ఈ రాష్ట్రానికి పవన్ కల్యాణ్ అవసరం ఏ మాత్రం కూడా లేదు. కానీ వలంటీర్ల అవసరం ఈ రాష్ట్ర ప్రజలకు ఎంతో అవసరం.

– కొరట లక్ష్మి, నారాయణపురం.

సేవ చేసేవారిని నిందించడం తగదు



సమాజంలో ప్రజలకు సేవ చేసేందుకు మేము వలంటీర్లుగా పనిచేస్తున్నాం. మాకు ఇచ్చే కొద్దిపాటి గౌరవవేతనంతో ప్రజలకు ప్రభుత్వం ద్వారా మంచి చేస్తున్నాం. మా సేవలో ఎటువంటి స్వార్థం లేదు. ప్రజలకు సేవ చేస్తామని చెప్పుకునే పవన్ కల్యాణ్ ఇప్పుడు మమ్మల్ని ఎందుకు విమర్శిస్తున్నాడు. ప్రజలకు సేవ చేస్తున్న తమ మనోభావాలను దెబ్బతీసేందుకే పవన్ కల్యాణ్ వలంటీర్ల గురించి తప్పుగా మాట్లాడుతున్నారు. పవన్ కల్యాణ్ వ్యాఖ్యలు వెనక్కి తీసుకుని వలంటీర్లకు క్షమపణలు చెప్పాలి.

– కె. జయభార్గవ్, వలంటీర్, నారాయణపురం.

సేవ తప్పా ఏకుటుంబానికి కీడు చేయలేదు



గ్రామ వలంటీర్‌గా ప్రజలకు సేవలందిస్తూ చాలా తృప్తి పొందుతున్నాను. నా పరిధిలో 74 కుటుంబాలున్నాయి. ఏ కుటుంబానికి ఏ పథకం అందకున్నా వారికి ఆ పథకం అందేలా నా వంతు సేవలు చేశాను. చాలా కాలంగా రేషన్ కార్డులు లేని 16 మందికి రేషన్ కార్డులు వచ్చేలా చూశాను. 14 మందికి వైఎస్సార్, జగనన్న కాలనీలలో నివేశన స్థలాలు వచ్చేలా కృషి చేశాను. వారిలో కారెంపూడి వలస వచ్చిన పేద నేపాలీ కుటుంబం కూడా ఉంది. ఒకటో తేదీనే నా పరిధిలో అందరు పింఛన్ దారులకు ఇళ్ల వద్దకు వెళ్లి పింఛన్ అందిస్తున్నాను. నా పరిధిలో ఒక దరఖాస్తు మాత్రమే పెండింగ్‌లో ఉంది అది కూడా త్వరలో పరిష్కారం అవుతుంది. ప్రజలకు మంచి చేయడమే కాని వారికి ఏ రకంగాను నేను ఇంత వరకు కీడు చేయలేదు. నా వరకు నేను నా విధులను నేను సక్రమంగా నిర్వహిస్తున్నానని ధైర్యంగా చెప్పగలను.

– కాలె పుల్లారావు, గ్రామ వలంటీర్, చెన్నకేశవ కాలనీ ఏరియా, కారెంపూడి

గ్రామ స్వరాజ్యం ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి



గ్రామ సచివాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: గ్రామ స్థాయిలో ప్రజలకు మెరుగైన పౌర సేవలు అందించడానికి గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి చెప్పారు. కారెంపూడిలో గ్రామ సచివాలయం 1ను ప్రభుత్వ విప్ పీఆర్కే మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. రూ.40 లక్షల ఖర్చుతో స్థానిక పంచాయతీ కార్యాలయం వెనుక వైపు నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రారంభించి మరింత మెరుగైన సౌకర్యవంతమైన సేవలు ప్రజలకు అందేలా ప్రజలకు అంకితం చేశారు. అనంతరం ఆదినారాయణ కాలనీలో నిర్మించిన రూ.21.80 లక్షలతో నిర్మించిన వైఎస్సార్ రైతు భరోసా కేంద్రాన్ని ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రారంభించారు. సీఎంఆర్‌ఎఫ్ నిధులు రూ.30 లక్షలతో నిర్మించిన మూడు సిమెంట్ రోడ్లను ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రారంభించారు. రూ. 20 లక్షలతో నిర్మించతలపెట్టిన వైఎస్సార్ విలేజ్ హెల్త్ క్లినిక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ పీఆర్కే మాట్లాడుతూ గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేసేందుకే గ్రామ సచివాలయ వ్యవస్థను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారన్నారు. ప్రజలకు అవసరమైన అన్ని రకాల పౌర సేవలు వారి గ్రామంలోనే వారికి అందుబాటులోకి తెచ్చారన్నారు. గతంలో చాలా గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాలు కూడా ఎన్నో ఏళ్లుగా లేని పరిస్థితిని మనం చూశామని అలాంటిది ఇప్పుడు ప్రతి గ్రామంలో గ్రామ పంచాయతీ కార్యాలయాలు, గ్రామ సచివాలయాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతుల కోసం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి వ్యవసాయదారులకు అవసరమైన అన్ని సేవలను విత్తనాలు అందించడం దగ్గర నుంచి, ప్రజల ఆరోగ్యానికి సంబంధించి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను అభివృద్ధి చేయడంతో పాటు గ్రామ గ్రామాన వైఎస్సార్ హెల్త్ క్లినిక్‌లను ఏర్పాటు చేశామన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రమావతు ప్రమీలాభాయి తేజానాయక్, జిల్లా వక్ఫ్‌బోర్డ్ చైర్మన్ షేక్ అక్బర్, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీపీ మేకల శారదాశ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ కుంచెపు ఆదెమ్మ, వైస్ ఎంపీపీ గుండెబోయిన అమృతలక్ష్మి, ఎంపీటీసీలు వేముల లింగయ్య, షేక్ ఆరీఫ్,బొమ్మిన అల్లయ్య సావిత్రి, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు అంతరగడ్డ ఏసోబు, పంచాయతీ వార్డు మెంబర్లు ఎంపీడీఓ జి శ్రీనివాసరెడ్డి, ఈఓఆర్డీ సత్యప్రసాద్, పంచాయతీ కార్యదర్శి కె కాసిన్యానాయక్, వైఎస్సార్ సీపీ మండల, పట్టణ పార్టీ అధ్యక్షుడు కొంగర సుబ్రమణ్యం, బొమ్మిన అల్లయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మళ్లీ సంక్షేమ ప్రభుత్వానిదే అధికారం

ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి



లబ్ధిదారులకు సంక్షేమ పథకాల కరపత్రాన్ని అందజేస్తున్న ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి

పిడుగురాళ్లరూరల్: గత ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేని విధంగా అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందిస్తూ, సంక్షేమ పాలన అందిస్తున్న వైఎస్సార్ సీపీ ప్రభుత్వమే మళ్లీ అధికారంలోకి వస్తుందని గురజాల నియోజకవర్గ శాసన సభ్యులు కాసు మహేష్‌రెడ్డి అన్నారు. మండలంలోని తుమ్మలచెరువు గ్రామంలోని సచివాలయ పరిధిలో ఎస్సీ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఎస్సీ కాలనీలోని ప్రతి ఇంటి వద్దకు వెళ్లి గత నాలుగేళ్లల్లో ప్రజలకు అందించిన లబ్ధిని ఆయా కుటుంబాలకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు 2014లో ఎన్నికల్లో గెలిచిన తర్వాత మెనిఫెస్టోను వెబ్‌సైట్ నుంచి తొలగించిన ఘనత చంద్రబాబుదేనన్నారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన తర్వాత 99 శాతం హామీలను అమలు చేశారన్నారు. రాష్ట్రంలో మెడికల్ కళాశాల ఏర్పాటుకు నిధులు లేవని చంద్రబాబునాయుడు చెప్పారన్నారు. అదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేపట్టిన నాలుగు నెలల్లోనే గురజాల నియోజకవర్గానికి మెడికల్ కాలేజీని కేటాయించారన్నారు.

తుమ్మలచెరువు అభివృద్ధి...

రూ. 40 లక్షలతో సచివాలయం, రూ. 30 లక్షలతో రోడ్లు నిర్మాణం, రూ. 30 లక్షలతో డ్రైనేజీ వ్యవస్థను నిర్మాణాలు చేపట్టామన్నారు. రూ. 20 లక్షలతో ముస్లిం షాదీఖానాకు శంకుస్థాపన చేయబోతున్నామన్నారు. రూ. 15 లక్షలతో ఎస్సీ కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన చేశామని, త్వరలోనే ఆ పనులు కూడా ప్రారంభం అవుతాయని తెలియజేశారు. గత ప్రభుత్వ పాలనలా జన్మభూమి కమిటీల పేరుతో కాలయాపన లేదని, అవినీతికి తావు లేదని అర్హతే ప్రామాణికంగా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరిందని ఆయన తెలియజేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ చల్లా పిచ్చిరెడ్డి, ఎంపీపీ అల్లు సత్యవతి, పిచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ గార్లపాటి వెంకటేశ్వరరెడ్డి, సర్పంచ్ బైరపోగు కుమారి ఏలయ్య, ఎంపీటీసీ షేక్ హుస్సాన్‌వలి, గున్నంరెడ్డి పెద్ద రమణారెడ్డి, మాజీ సర్పంచ్ ముత్యం ఉమామహేశ్వరరెడ్డి, సీనియర్ నాయకులు కత్తెరపు రంగారెడ్డి, ఉపసర్పంచ్ రాగిడి రాజారావు, మాజీ సొసైటీ అధ్యక్షుడు రామిరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు




లబ్ధిదారులకు సంక్షేమ కరదీపిక అందజేస్తున్న ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

ప్రభుత్వ విప్ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి

కారెంపూడి: ప్రతి గడప సంతోషంగా ఉండాలనేదే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని అందుకోసం ప్రజా సంక్షేమ కార్యక్రమాలను చరిత్రలో ఎవరూ ఎప్పుడు ఎన్నడూ చేయని విధంగా ప్రజలకు అందిస్తున్నారని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. కారెంపూడి శివారు ఆదినారాయణ కాలనీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మంగళవారం రాత్రి నిర్వహించారు. కారెంపూడి పట్టణంలో 15వ రోజు కార్యక్రమాన్ని ప్రభుత్వ విప్ పీఆర్కే చాలా ఉత్సాహంగా నిర్వహించారు. ప్రజల సాదర స్వాగతం ఆహ్వానాల మధ్య గడప గడప కార్యక్రమం ఉత్సాహంగా కొనసాగింది. ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రతి గడపకు వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం చేకూర్చిన లబ్ధిని వారికి వివరించి చేకూర్చిన లబ్ధిని వివరిస్తూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సందేశంతో కూడిన సంక్షేమ కరదీపికను ప్రజలకు అందించారు. దాదాపు ప్రతి కుటుంబానికి రూ. రెండు లక్షల నుంచి నాలుగు లక్షల వరకు లబ్ధి చేకూరింది. ఇళ్లు లేని పేదలకు ఆదినారాయణ కాలనీ వెనుకే మరో వెయ్యి మందికి వైఎస్సార్ జగనన్న కాలనీలో నివేశన స్థల పట్టాలు ఇవ్వడం జరిగిందని వారందరికి ప్రభుత్వం ఇల్లు కట్టించి ఇచ్చే కార్యక్రమం చేస్తుందన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్కరికి కూడా ఒక సెంటు స్థలాన్ని కూడా ఇవ్వలేదని ఇప్పుడు ప్రభుత్వం రెండు లక్షల విలువైన స్థలాన్ని ఒక్కో కుటుంబానికి ఇవ్వడమే కాక వారందరికి కూడా ఇల్లు నిర్మించి ఇచ్చే సంకల్పంతో ప్రభుత్వం ముందడుగు వేస్తోందని ప్రభుత్వ విప్ పీఆర్కే ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ప్రమీలాభాయితేజానాయక్, జెడ్పీటీసీ షేక్ షఫీ, ఎంపీపీ శారదాశ్రీనివాసరెడ్డి, జిల్లా పార్టీ కార్యదర్శి కొమ్ము చంద్రశేఖర్, కొమెర పిచ్చెయ్య, చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, చల్లా ప్రసాద్, పలిశెట్టి కోటేశ్వరరావు, కిల్లా కాశి, ఉప సర్పంచ్ కుంచెపు ఆదెమ్మ, ఎంపీటీసీలు వేముల లింగయ్య, షేక్ ఆరీఫ్, పాతూరి రామిరెడ్డి, కరాలపాటి సుబ్బారావు, చీతిరాల కోటేశ్వరరావు, గుండా శ్రీనివాసరావు, కొత్తా బ్రహ్మేశ్వరరావు, ఆశం విజయభాస్కరరెడ్డి, ఆదినారాయణ కాలనీ అభివృద్ధి కమిటీ చైర్మన్ రెడ్డి సభ్యులు పాల్గొన్నారు.

జనాభా నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

డాక్టర్ కె. ప్రభావతి



పిడుగురాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద ప్రజలకు అవగాహన కల్పిస్తున్న డాక్టర్ ప్రభావతి

పిడుగురాళ్ల: జనాభా నియంత్రణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డాక్టర్ కె. ప్రభావతి అన్నారు. పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రపంచ జనాభా పెరుగుదల దాని ఆవశ్యకత గురించి ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని సూచించారు. జనాభా పెరుగుదలను ఆరికట్టడానికి కుటుంబ నియంత్రణ తప్పనిసరిని ఆమె తెలియజేశారు. దీనికి సంబంధించిన టెంపరరీ మెథడ్స్ అయినటువంటి నిరోధుల వాడకము, ఓవల్పిల్స్ వాడకము, ఐయూడీ వాడకముల గురించి తెలియజేశారు. అదేవిధంగా పర్మినెంట్ మెథడ్స్ అయినటువంటి ట్యూబెటమీ, వేసక్టమిల గురించి ప్రజలకు అవగాహన కలిగి ఉండాలని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

జనాభా నియంత్రణ ఆవశ్యకతను గుర్తించాలి

కారెంపూడి: పెరుగుతున్న జనాభాను నియంత్రణ చేసేందుకు ప్రతి జంట కూడా కుటుంబ నియంత్రణ గురించి ఆలోచన చేయాలని కారెంపూడి మెడికల్ ఆఫీసర్ బి దుర్గారావు కోరారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా స్థానిక గ్రామ సచివాలయం- 1లో మెడికల్ ఆఫీసర్ దుర్గారావు మంగళవారం అవగాహనా సదస్సు నిర్వహించారు. అంతకు ముందు జనాభా నియంత్రణపై వైద్య సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు. వివాహ వయస్సు స్త్రీలకు 18 ఏళ్లు, పురుషులకు 21 ఏళ్లు తప్పని సరిగా నిండాలని సూచించారు. కాన్పుకు కాన్పుకు మధ్య గరిష్ట కాల వ్యవధిని పాటించాలని, ఇద్దరు పిల్లలు పుట్టిన తర్వాత కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. వ్యాసెక్టమీ, ట్యూబెక్టమీ లాంటి ఆపరేషన్లు ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో చేయడంతో పాటు ప్రభుత్వం తగిన ప్రోత్సాహకం కూడా అందిస్తున్నారు. కార్యక్రమంలో డాక్టర్ ఎం రమ్య, సూపర్‌వైజర్లు, ఆశ వర్కర్లు, పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికే జగనన్న సురక్ష



అర్హులకు ధ్రువీకరణ పత్రాలు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్, కమిషనర్ రమణబాబు



దాచేపల్లిలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో సర్టిఫికెట్లు అందజేస్తున్న సిబ్బంది



లబ్ధిదారులకు సర్టిఫికెట్‌లను అందజేస్తున్న తహసీల్దార్ చక్రవర్తి, సర్పంచ్ చల్లా శివారెడ్డి



కొప్పునూరులో అర్జీదారులకు సర్టిఫికెట్లు అందజేస్తున్న నేతలు, అధికారులు



సర్టిఫికెట్‌లను అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దాచేపల్లి : ప్రజల సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని నగర పంచాయతీ చైర్మన్ కొప్పుల సుబ్బమ్మ సాంబయ్య అన్నారు. స్థానిక విజయభాస్కర కల్యాణ మండపంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. పలువురికి వివిధ రకాల సర్టిఫికెట్లను అందించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమం ద్వారా సమస్యలను పరిష్కరిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ వి. సత్యనారాయణ, వైస్ చైర్మన్ షేక్ ఖాదర్‌భాషా, కొమెరబత్తిన విజయ్‌కుమార్, కౌన్సిలర్లు చాట్ల క్రాంతికుమార్, శ్రీరామ్ పోలు, మార్కెట్ యార్డు డైరెక్టర్లు బుగ్గల జానీ, యర్రంశెట్టి సైదారావు, ఇన్‌చార్జీలు కనమర్లపూడి గోపి, దాచేపల్లి సైదారావు, కుందురు తిరుపతిరెడ్డి, అంబటి ఆంజనేయులు, పానాది నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పిడుగురాళ్ల: జగనన్న సురక్షతోనే సమస్యల పరిష్కారం జరుగుతుందని తహసీల్దార్ చక్రవర్తి అన్నారు. మండలంలోని కరాలపాడు గ్రామంలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా తహసీల్దార్ చక్రవర్తి మాట్లాడుతూ లబ్ధిదారులకు మరింత చేరుకావాలనే లక్ష్యంతోనే జగనన్న సురక్ష పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని రావడం జరిగిందని తెలియజేశారు. దీని ద్వారా 11 రకాల సర్టిఫికెట్‌లను ప్రజలకు ఉచితంగా అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చల్లా శివారెడ్డి, ఎంపీటీసీ అన్నబోతుల గురవారెడ్డి, శ్రీనువాసురెడ్డి, యల్లారెడ్డి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు తదితరుల పాల్గొన్నారు.

మాచర్ల: ప్రతి ఒక్క పేదవాడు అర్హత కలిగి ఉంటే సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తురక కిషోర్ కోరారు. మున్సిపల్ కమిషనర్ రమణబాబు ఆధ్వర్యంలో 7,8 వార్డుల్లో జరిగిన కార్యక్రమంలో కిషోర్ పాల్గొని మాట్లాడారు. సీఎం జగన్ ఎక్కడా రాజీ పడకుండా పేద ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు జగనన్న సురక్ష ఏర్పాటు చేశారన్నారు. 11 రకాల సేవలను ఉచితంగా అక్కడికక్కడే అందిస్తుండడంతో ప్రజలు పొందేందుకు సాంకేతిక లోపాలను అధిగమించేందుకు గొప్ప సీఎం జగన్ అన్నారు. ఈ సందర్భంగా రెండు వార్డుల్లో పలువురుకి కుల, ఆదాయంతో పాటు పలు ధ్రువీకరణ పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ఆయా వార్డు కౌన్సిలర్లు మందా సంతోష్, జగన్నాదం శివయ్యతో పాటు పలువురు మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ వార్డు సచివాలయ అడ్మిన్‌లు, గృహసారధులు, వలంటీర్లు పలువురున్నారు. పలువురికి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేశారు.

మాచర్ల రూరల్: కుల, మత, పార్టీలకతీతంగా అర్హతే ప్రమాణంగా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలన్న లక్ష్యంతో ఏర్పాటు చేసిన జగనన్న సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగపరుచుకోవాలని ఎంపీపీ బూడిద శ్రీనివాసరావు కోరారు. మంగళవారం మండలంలోని కొప్పునూరు, లచ్చంబావి గ్రామాల్లో నిర్వహించిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. జగనన్న నవరత్నాల పథకాలు అర్హత ఉండి అందలేని వారికి జగనన్న సురక్షలో అర్జీలు అందజేస్తే వారికి వెంటనే సంబంధిత సర్టిఫికెట్ అందించి పథకాల్లో అర్హత కల్పిస్తున్నట్లు దీని కోసం అన్నీ మండల స్థాయి అధికారులు మీ ఇంటి వద్ద మీ గ్రామంలోనే పరిశీలన జరిపి అందించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ నోముల కృష్ణ, ప్రత్యేకాధికారి గబ్రూనాయక్, ఎంపీడీఓ కోటేశ్వరరావు, తహశీల్దార్ షేక్ హుస్సేన్, డిప్యూటీ తహసీల్దార్ బత్తుల వాణి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, ఎంపీటీసీ శ్రీలక్ష్మీ చెంచురెడ్డి, ఎంఈఓ నాగయ్య, ఎఈ సురేంద్ర, కార్యదర్శులు శ్రీనివాసరావు, సత్యనారాయణ ఉన్నారు.

వెల్దుర్తి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం ద్వారా అర్హులై ఉండి సంక్షేమ పథకాలు అందని వారికి అధికారులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి అర్హులను గుర్తించి వారికి సంక్షేమ పథకాలు అందిస్తున్నట్లు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు సంజీవరెడ్డి, ఎంపీడీఓ ప్రసాద్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని మిట్టమీదిపల్లె గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమాలు జరిగాయి. అర్హులను గుర్తించి వారికి ధ్రువీకరణ పత్రాలు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు బలిగొడుగుల శ్రీనివాసరావు, చల్లా శ్రీనివాసరావు, అంబటి వెంకటరమణ, ఎంపీటీసీ నాగులునాయక్, డిటీ రాజశేఖర్ నాయక్, వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రెంటచింతల: రాష్ట్రంలో అర్హులైన ప్రజలందరికీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందించి, ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమం సోమవారం మిట్టగుడిపాడు గ్రామంలో నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ యల్లా మహాలక్ష్మీ మంగళవారం తెలిపారు. గ్రామానికి చెందిన సచివాలయ సిబ్బంది, వలంటీర్లు అందరూ తప్పనిసరిగా ఈ కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.

మాచవరం: అర్హులైన వారికి సంక్షేమ ఫలాలు అందించటమే జగనన్న సురక్ష లక్ష్యమని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. మండలంలోని మోర్జంపాడు 1 సచివాలయం, మాచవరం 2 సచివాలయ పరిధిలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో అర్హత ఉండి కూడా సంక్షేమ పథకాలు అందని వారిని అర్హులుగా గుర్తించి పథకాలు అందించడమే అన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శివయాదవ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ దారం లచ్చిరెడ్డి, వైస్ ఎంపీపీ నన్నె, మండల కన్వీనర్ చౌదరి సింగరయ్య, ఎంపీడీఓ వరప్రసాద్, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ వంకాయల రమేష్, గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ బ్రహ్మారెడ్డి, గ్రామ సర్పంచ్ రాగిడి నరేష్, ఎంపీటీసీలు తదితరుల పాల్గొన్నారు.